

## పోలిని సాగనంపేందుకు 2
# పోటెత్తిన భక్తులు


18వ వసంతంలోకి... నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 3 డిసెంబర్ 2024





# వామ్మో జుజ్జూరు రోడ్డా?

- గుంటలు పూడ్చారు.. దుమ్ము లేపారు...
- ప్రత్యక్ష నరకం చూస్తున్న ప్రజలు
- పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు, నాయకులు

మిగతా 2లో

కంచికచర్ల నవంబర్ 28 మేజర్ న్యూస్ : స్థానిక జుజ్జూర్ రోడ్డు ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చూపిస్తుంది.నెహ్రూ సెంటర్ నుండి వాటర్ ట్యాంకు వరకు కేవలం అర కిలోమీటర్ వరకు రోడ్డు అధ్వానంగా తయారై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది.రోడ్డు పై ఏర్పడిన గుంటలకు ఎన్నిసార్లు అతుకులు వేసిన

నవంబర్ 29న నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన కథనం

## జుజ్జూరు రోడ్డుకు...
# రూ.65లక్షలు మంజూరు

- సంక్రాంతి నాటికి నియోజకవర్గంలో అన్ని రోడ్లను మరమ్మత్తులు పూర్తి
- రోడ్లను బాగుచేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి
- ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : స్థానిక జుజ్జుర్ రోడ్డుకు 65 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరైనట్లు ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు సోమవారం ఆమె దెబ్బతిన్న జుజ్జూరు రోడ్డు, మరికొన్ని రోడ్లను పరిశీలించారు. ప్రధానంగా నెహ్రూ బొమ్మ 2





సూర్య ఎఫెక్ట్



ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులుతో..

## సినీ నటి గార్లపాటి కల్పలత అంతరంగం

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈ నెల 5 వ తేదీన అల్లు అర్జున్ హీరోగా విడుదలవుతున్న 'పుష్ప 2' సినిమాలో అల్లు అర్జున్ తల్లిగా నటించిన గార్లపాటి కల్పలత సోమవారం నగరంలోని నిజాంపేట్ శ్రీ భమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయం దర్శించారు. మల్లన్న స్వామికి ఆమె అభిషేకం చేసుకున్నారు. అనంతరం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు ఆమెకు అభిషేకం చేయడం విశేషం. ఈ సందర్భంగా ఆమె ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులుతో మాట్లాడారు. తాను తెలంగాణా రాష్ట్రంలోని మణుగూరుకు చెందినట్లుగాను తమ కుటుంబం వ్యవసాయ కుటుంబం అని చెబుతూ షూటింగులు వున్న సమయంలో హైదరాబాదులో వుంటామని షూటింగులు లేని సమయంలో తమ గ్రామం వెళ్తామని చెప్పారు. మిగతా 2లో...


వివరాలు లోపలి పేజీల్లో...

ట్రాఫిక్ రద్దీ నియంత్రణలో భాగంగా
ట్రాఫిక్ అంబాసిడర్లు
• పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు

వ్యర్థ నిర్వహణలో...
అధునాతన టెక్నాలజీని వాడండి : కమిషనర్

అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు గుర్తింపు
పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా

ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు పాల్పడితే
పోరాటం చేస్తాం
వైసీపీ నేత తన్నీరు నాగేశ్వరరావు




## ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజనపై
# అవగాహన కల్పించాలి

రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : "ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన" పథకం రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.
ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం మంచి పథకమని, ప్రీమియం చాలా తక్కువ, రైతులకు పంట నష్టం జరిగినప్పుడు భీమా మొత్తం రైతులకు అందుతుందని, పథకం ప్రయోజనాలు రైతులకు వివరించి ఆసక్తి గల రైతులందరిని నమోదు చేయాలన్నారు. రబీలో పంట రుణాలు పొందిన రైతుల నుండి ప్రీమియం కట్టించుకోవడం జరుగుతుందని, అదేవిధంగా రుణాలు తీసుకోని రైతులు కూడా ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీమియం వివరాలు కలెక్టర్ తెలియజేస్తూ రబీలో ప్రతి ఎకరాకు ప్రీమియం మినుము 80 రూపాయలు, జొన్న, ధాన్యం 84 రూపాయలు, పెసలు 36 రూపాయలు మాత్రమే అన్నారు. జిల్లాలో సాధ్యమైనంత ఎక్కువమంది ఈ పథకం వినియోగించుకునేలా చూడాలన్నారు. మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## జుజ్జూరు రోడ్డుకు రూ.65 లక్షలు మంజూరు

సెంటర్ నుండి నాగేంద్ర స్వామి గుడి వరకు ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నందున ఆ రోడ్డుకు ఇంతకుముందే గుంటలు పూడ్చామన్నారు. రోడ్డుకు తారు రోడ్డు వేసేందుకు రూ 65 లక్షలు మంజూరైనందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్ అండ్ బీ మంత్రికి సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఇంకా అద్వానంగా ఉన్న రోడ్లు మరమ్మతులకు నిధులు మంజూరు చేపిస్తానని ప్రభుత్వం ప్రకటించినట్లు సంక్రాంతి పండుగ నాటికి నియోజకవర్గంలో గల అన్ని రోడ్లను మరమ్మత్తులు పూర్తి చేస్తామని ఆమె గంటాపదంగా చెప్పారు. గత ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు రోడ్లను బాగు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల, పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు వేమ వెంకట్రావు, అన్నదాత రామకృష్ణ,వేమ కిషోర్,నంబూరు దుర్గారావు, పుల్లగూర బాబు, ఇంకా పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులుతో సినీ నటి గార్లపాటి కల్పలత అంతరంగం

తన అత్తవారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతి ప్రాంతానికి చెందిన వారన్నారు. తాను కొండగట్టు ఆంజనేయస్వామి వారి మాలధారణలో వున్నానని 21 రోజులు అనంతరం మాల విసర్జన అనంతరం తాను అల్లూ అర్జున్‌కి తల్లిగా నటించిన పుష్ప-2 మూవీ చూస్తానని చెప్పారు. ఆమె నటించిన పుష్ప-1 సినిమా విజయవంతం అయినవిధంగా ఈనెల 5 వ తేదిన విడుదల అవుతున్న పుష్ప-2 కూడా విజయవంతం కావాలని సినిమా ప్రేక్షకులు ఆకాంక్షిస్తున్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజనపై అవగాహన కల్పించాలి



పథకం ప్రయోజనాలపై బ్రోచర్ విడుదల చేసిన కలెక్టర్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రయోజనాలు వివరిస్తూ వ్యవసాయ శాఖ ముద్రించిన బ్రోచర్ కలెక్టర్ ఈ సమావేశంలో విడుదల చేశారు. అన్ని గ్రామ వార్డు సచివాలయాలు (సిటిజన్ సర్వీస్ సెంటర్) పౌర సేవలు అంది స్తున్నందున బీమా ప్రీమియం సచివాలయాల్లో చెల్లించేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఇందుకోసం సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి, కే డి సి సి బ్యాంక్ సీఈవో ఏ శ్యామ్ మనోహర్, ఎల్ డి ఎం సి రవీంద్రారెడ్డి, సిటిజన్ సర్వీస్ సెంటర్ రాష్ట్ర మేనేజర్ పి రాజాబాబు, సిపిఓ గణేష్ కృష్ణ, ఉద్యాన శాఖ అధికారిని మానస, భీమ కంపెనీ ప్రతినిధి మహేష్, కమిటీలో రైతు ప్రతినిధులు కాగిత వెంకటేశ్వరరావు, పి అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోలిని సాగనంపేందుకు పోటెత్తిన భక్తులు





**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** పవిత్ర కార్తీక మాసం ఆదివారంతో ముగిసింది. కార్తీక అమావాస్య మర్నాడు వచ్చే పాడ్యమిని పోలి పాడ్యమి అంటారు. తెల్లవా రుజామునే మహిళలంతా అందుబాటులో ఉన్న చెరువులు, పంట కాలువలు, నదుల్లో స్నానాలు చేసి దీపాలను వదులుతారు. సోమవారం దివిసీమలో ఉన్న నదీ తీరాల్లో పోలి పాడ్యమి శోభ కనిపించింది. పోలిని సాగనంపేందుకు భక్తులు నీటి ప్రవాహాల వద్ద పోటెత్తారు. అసలు ఈ పోలి పాడ్యమిని ఎందుకు జరుపుకుంటారు. ఎవరు ఈ పోలి అనే విషయాలను తెలుసుకుందాం.పోలి పాడ్యమిని పోలి స్వర్గం అని కూడా అంటారు. కార్తీక మాసమంతా దీపాలు వెలిగించి శివుడిని పూజించిన వారు ఈ రోజున ప్రత్యేక పూజలు చేశారు. పోలిపాడ్యమినాడు 30 ఒత్తుల తో అరటి డొప్పలలో దీపాలను వెలిగిస్తారు. వాటిని ప్రవహించే నదుల్లో వదలుతారు. అనంతరం పోలి స్వర్గం కథను విని.. అక్షింతలు వేసుకుంటారు.రజక వర్గానికి చెందిన స్త్రీ కి నలుగురు కొడుకులు, కోడళ్లు ఉండేవారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో ముగ్గురు కోడళ్లతో కలిసి నదీ స్నానానికి వెళ్లి, దీపం పెట్టి ఇంటికి వచ్చేది. ఇంటి చాకిరి మొత్తాన్ని నాలుగో కోడలైన పోలికి అప్పచెప్పేది. వాళ్లతో పాటే తనకు కూడా నదీస్నానం చేసి, దీపాలు పెట్టాలన్న కోరిక ఉన్నా. తనను తీసుకు వెళ్లేది కాదు అత్తగారు. ఓ సారి కార్తీక అమావాస్య రోజున తానెలాగైనా దీపం పెట్టాలనుకుంది. మజ్జిగ చిలికిన కవ్వానికి ఉన్న వెన్నను తీసి, పెరటిలో పత్తి చెట్టు నుంచి రాలి కిందపడిన పత్తికాడనుంచి ఒత్తి చేసి, పెరటిలో ఉన్న బావివద్ద స్నానం చేసి దీపం వెలిగించింది పోలి. ఆ దీపాన్ని అత్తగారు చూడకుండా.. పైన ఒక చాకలి బానను బోర్లించింది. ఇంతలో హఠాత్తుగా ఆకాశం నుంచి దేవదూతలు పోలి కోసం పుష్పక విమానంలో వచ్చి. ప్రాణం ఉండగానే స్వర్గానికి తీసుకెళ్లారు.

పోలి స్వర్గానికి వెళ్తుందని అందరూ అంటుంటే అత్తగారు, ము గ్గురు తోటికోడళ్లు చూశారు. ఆమె కాళ్లు పట్టుకుని వెళ్లబోగా విష్ణుమూర్తి అడ్డు పడి.. భక్తి, శ్రద్ధలేకుండా వెలిగించిన దీపాలకంటే.. భక్తితో వెలిగించిన ఒక్క దీపం చాలని చెబుతాడు. నీవు అడవుల పాలై పొమ్ము అని శపిస్తాడు. ఈ కథను విని అక్షింతలు వేసుకుంటే.. కార్తీక మాసమంతా పురాణ పఠనం చేసిన ఫలితం కలుగుతుందని నమ్మిక. దీన్నే పోలి పాడ్యమి అంటారు. అందుకే మహిళలు నదుల్లో దీపాలను వదిలి, ఆ తర్వాత శివుడిని పూజిస్తారని పురా ణాలు చెబుతున్నాయి. దివిసీమ కృష్ణానది పరివాహ ప్రాంతాలైన అవనిగడ్డ మోపిదేవి కోడూరు నాగాయలంక నది తీరాలు భక్తులతో నిండిపోయాయి నాగాయలంక పుష్కర్ ఘాట్ వద్ద పెద్ద ఎత్తున మహిళా భక్తులు తరలివచ్చి అరటి దొప్పల లో దీపాలను వెలిగించి పోలి స్వర్గాన్ని సాగనంపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వీరంకి వీరస్వామిన్



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని కొణతమాత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ద్వారా సహకార సంఘ పరిధిలోని, కొణతమాత్మకూరు, దామలూరు,సోమవరం, రుద్రవరం,తొర్రగుడిపాడు, రామిరెడ్డిపల్లి,జొన్నలగడ్డ,పల్లగిరి, గ్రామాలలో రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది కొణతమాత్మకూరు గ్రామంలో రైతు సేవ కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ, మండల తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి వీరాస్వామిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ఆరు నెలలు కూడా డబ్బులు ఇవ్వకపోతే రైతులు ఎంతో ఇబ్బందులు పడ్డారని ప్రతిపక్షంలో ఉండగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ యొక్క వాస్తవాలను గమనించి ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో క్వింటాళ్ళకు 2300 రూపాయలు డబ్బులు చెల్లిస్తుందని అంతేగాక హమాలీల కూలి సంచులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తూ మిల్లు దూరాన్ని బట్టి కిరాయిలు కూడా చెల్లిస్తుందని రైతులందరూ ఈ వాస్తవాన్ని గమనించి రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించుకోవాలని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి), దిశా కమిటీ సభ్యురాలు మన్నే కళావతి, ఏవో కాశీం, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్, జవాజి భాస్కరరావు, మన్నేపల్లి వినయ్,కేశగాని వెంకటేశ్వర్లు (వెంకన్న), సర్పంచులు గాదెల రామారావు, మెడా కోటేశ్వరరావు, జవ్వాజి ప్రదీప్,వేజెండ్ల అప్పారావు, చల్లా తులసిరావు, కొంకపాక వెంకట నరసయ్య, చింతోటి సాంబశివరావు,నేలవెల్లి సిద్ధార్థ, పీఏసీఎస్ కార్యదర్శి నెల్లూరి నరసింహారావు, హమాలీలు ముళ్ళపాటి కొండ,రుద్రపోగు శ్రీను,మారేపోగు సంగమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలి స్వర్గానికి వెళ్ళింది...



మహిళలు దీపాలు వదిలారు !

## కార్తీక మాసం ముగింపు జరిగింది

మచిలీపట్నం మేజర్ న్యూస్ : కార్తీక మాసంలో నెల రోజులు దీపాలు వెలిగించకపోయినా ఆఖరు రోజున అమావాశ్య రోజున అరటి దొప్పలో 30 దీపాలు వెలిగించి నీటిలో వదిలితే స్వర్గం ప్రాప్తిస్తుందని విశ్వాసంతో మహిళలు దీపాలు వెలిగించి నీటిలో వదులుతారు. ఈ నేపథ్యంలో సోమవారం వేకువ జామున మహిళలు భారీగా తరలివచ్చారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయానికి మహిళలు భారీగా చేరుకున్నారు. పోలి స్వర్గానికి వెళ్ళిన కథను విన్నారు. అనంతరం అరటి దొప్పలలో దీపాలు వెలిగించి నీటిలో వదిలారు. అనంతరం బ్రాహ్మణులకు స్వయంపాకం సమర్పించారు. దీనితో కార్తీక మాసం ముగింపు జరిగింది. గత నెలరోజులుగా భక్తులు ధ్వజస్తంభం పైన ఆకాశ దీపం ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రతిరోజూ సాయంత్రం 6.15 నిమి. ఆకాశ దీపం ప్రజ్వలన నిర్వహించేవారు. అయితే కార్తీక మాసం ముగింపు జరగడంతో భక్తుల తాకిడి తగ్గింది. మహా అన్నదానానికి పోటెత్తిన భక్తులు ప్రతి సోమవారం నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అయితే ఈ రోజు మహా అన్నదానం జరిగింది. గత నెలరోజులుపాటు నియమంతో పూజలు, అభిషేకాలు నిర్వహించిన భక్తులు కార్తీక మాసం ముగియడంతో భారీగా మహా అన్నదానానికి తరలి వచ్చారు. కార్తీక మాసం కార్యక్రమంలో జరిగిన పూజలు, అభిషేకాలకు తమ సహకారం అందించిన భక్తులకు, పరమేశ్వరుని సేవకులకు ఆలయ నిర్వాహకులు ధన్యవాదములు తెలిపారు.





### శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో..

# సీల్డ్ టెండర్ కం-బహిరంగ వేలం పాటలు





**జగ్గయ్యపేట,డిశంబర్2, మేజర్ న్యూస్ :** మండలంలో వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో దేవదాయ శాఖ, నందిగామ డివిజన్, తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరాదత్తు తరుపున హాజరు అయిన ప్రతినిధి వారి సమక్షములో కాఫీ హోటల్ లైసెన్సుకు ది.09-12-2024 నుండి 08-12-2025 వరకు సంవత్సర కాలపరిమితి నడుపుకొనుటకు, మొదటి హెచ్చుపాటదారులు పాట సొమ్ము మొత్తము చెల్లించని కారణంగా స్వాధీన పరిచిన సోమవారం నుండి ఒక సంవత్సర కాల పరిమితికి, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సు, తులసీ-పూలు అమ్ముకొను లైసెన్సు, టెంటు హౌస్ (షామియానా)-పొంగల్ షెడ్ నడుపుకొను లైసెన్సు, కూల్ డ్రింక్స్, పటములు,బొమ్మలు అమ్ముకొను లైసెన్సు, కొబ్బరి కాయలు-కిరాణా అమ్ముకొను లైసెన్సు, తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సుల కు సోమవారం ఉదయం గం.11ల నుండి దేవస్థాన ప్రాంగణములో సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాటలు నిర్వహించగా కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను లైసెన్సుకు మొదటి హెచ్చుపాటదారు పాట సొమ్ము మొత్తం చెల్లించినందున సదరు లైసెన్సుకు బహిరంగ వేలం నిలుపుదల చేయబడినది. ఆదేవిధముగా కొబ్బరి కాయలు-కిరాణా అమ్ముకొను లైసెన్సుకు మొదటిసారి నిర్వహించిన బహిరంగ వేలంలో హెచ్చుపాట రు.32,65,000లు పాడుకొని మొత్తం సొమ్ము చెల్లించనందున సోమవారం నిర్వహించబడిన రీ-ఆక్షన్‌లో అనంగి గంటయ్య, వేదాద్రి వారు ధరావతు రు.3,00,000లు చెల్లించి రు.32,70,000లకు హెచ్చుపాట పాడుకొని, సదరు లైసెన్సు స్వాధీన పరిచిన రోజున మొత్తం చెల్లిస్తామని కార్యనిర్వహణాధికారికి హామీ పత్రం సమర్పించినారు. మిగిలిన ఐదు లైసెన్సులకు దరావత్తు చెల్లించుటకు ఎవరు ముందుకు రాని కారణంగా ఐదు లైసెన్సులకు వేలము పాటలు వాయిదా వేయడమైనదని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాటదారులు తదితరులు పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**పామర్రు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్లకు పామర్రు శాసనసభ్యులు కుమార్ రాజా సోమవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తోందన్నారు. వీటిని సద్వినియోగపరుచుకుని గ్రామస్తులు సమైక్యంగా అభివృద్ధి పనులను చేపట్టుకోవాలని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ - అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు లుక్కా రేణుకా రావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, జనసేనపార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు గుర్తింపు



**పామర్రు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** అంకిత భావంతో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న వీరరాఘవమ్మ పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ ఎంతోమంది భావి భారత పౌరులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయిని వీర రాఘవమ్మ అభినందనీయురాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన వీరరాఘవమ్మను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ లతోపాటు తెలుగుదేశం నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గౌరీ పాడ్యమి సందర్బంగా స్వామి వారికి చండిహోమం



**జగ్గయ్యపేట, డిశంబర్ 2, మేజర్ న్యూస్ :** పట్టణంలో పాలేటి ఒడ్డున ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి (మఠం శివాలయం) లో సోమవారం గౌరీ పాడ్యమి సందర్భంగా చండీహోమం 1008 కేజీలతో స్వామి వారికి అభిషేక ములు, అనంతరం మహా పూర్ణాహుతి నిర్వహించడం జరిగింది. అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామికి లక్ష బిల్వర్చన, 1008 కిలోల కుంకుమ, అభిషేక కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజ కార్యక్రమా లలో శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి వేద పండితుల ఆశీర్వచనాన్ని అందించడం జరిగింది. పూజా దాతలకు, భక్తులకు వేద పండితులచే ఆశీర్వచనం అందిం చారు. తదనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో మఠం శివాలయం ట్రస్ట్ కమిటీ సభ్యులు నీలిశెట్టి శ్రీనివాసరావు (వాసు), ఎన్నాకుల శ్రీధర్, డోగుపర్తి రాము, సంక భాస్కరరావు సంక వెంకటరావు రంగాపురం నరసింహారావు, మీసాల బబ్లు, కావేటి కృష్ణ, సిమ్మసర్తి మల్లి, నోముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ మండల కార్యదర్శిగా ఆనందరావు ఎంపిక



**ఏ.కొండూరు, డిసెంబర్ 2. మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామానికి చెందిన పానెం ఆనందరావుకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా శుక్రవారం ఏ కొండూరు అడ్డరోడ్డు మ్యాంగో మార్కెట్ యార్డులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ సమక్షంలో నిర్వహించిన మహాసభలో ఎన్నుకున్నారు. ఆనందరావుతో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రజా సమస్యల పై పరిష్కరించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ రామకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు కే కళ్యాణ్ ఎం నాగేంద్రప్రసాద్, సిపిఎం నాయకులు వెంకటేశ్వరరావు, ఏ అమ్మి రెడ్డి, పి వెంకటేశ్వరరావు, ఎస్ ఆనందరావు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక స్టోరేజ్ సొల్యూషన్స్ కోసం రామ్, ఎస్ఎస్డీలను ప్రారంభించిన ఈవీఎం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ కంప్యూటింగ్, మొబిలిటీ ఉత్పత్తుల విక్రయదారుగా పేరు తెచ్చుకున్న సంస్థ హుండియా ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందినఐటీ స్యోరేజ్ సొల్యూషన్స్‌లో అగ్రగామి ఈవీఎం బ్రాండ్ తాజాగా మేడ్ ఇన్ ఇండియా స్టోరేజ్ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇందులో రామ్, ఎస్ఎస్డీ ఇతర కట్టింగ్ ఎడ్జ్ సొల్యూషన్స్ ఉన్నాయి. స్థానికంగా అభివృద్ధి చేసిన, ఇక్కడే తయారైన మేడ్ ఇన్ ఇండియా స్టోరేజ్ సొల్యూషన్స్‌ను పరిచయం చేసిన మొట్ట మొదటి భారతీయ బ్రాండ్‌గా ఈవీఎం నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి విశాల్ హుండియా చెప్పారు. స్టోరేజ్ సొల్యూషన్స్ లో ఇదొక మైలురాయిగా అభివర్ణించవచ్చు అన్నారు. హుండియా ఇన్ఫో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఈవీఎం సంస్థ ఐటీ స్టోరేజ్ సొల్యూషన్స్‌లో భారతదేశంలో నెంబర్ వన్ సంస్థగా ఉందన్నారు. తాజాగా 25 కోట్లకు పైగా ఉత్పత్తుల మైలురాయిని ఈవీఎం అందుకుందన్నారు. ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను లాంచ్ చేయడం ద్వారా... స్థానిక ఆవిష్కరణలకు మరింత ప్రచారం తేవాలని భావిస్తోందని చెప్పారు

## ఏపీలో మౌలిక సదుపాయాల వృద్ధికి టాటా ట్రక్కుల మద్దతు



**విజయవాడ మేజర్ న్యూస్ :** పెద్ద ఎత్తున పెట్టుబడులు, ప్రాజెక్టులు కీలక పరిశ్రమలకు ఉత్పాదక శక్తి కేంద్రంగా మారడంతో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన మౌలిక సదుపాయాల వృద్ధిని సాధిస్తోంది. నిర్మాణం, మైనింగ్, లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో కార్గో, నిర్మాణ సామగ్రి మొదలైన వాటి తిరుగులేని మొబిలిటీకి మద్దతు ఇవ్వడానికి నమ్మకమైన హెవీ డ్యూటీ ట్రక్కులను డిమాండ్ చేస్తాయి. టాటా మోటార్స్ ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ రాజేష్ కౌల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఏపీ ప్రతిష్టాత్మకతకు మద్దతుగా నిర్మించబడిన తన విస్తృత శ్రేణి ఇంధన సమర్థవంతమైన, విశ్వసనీయ, సురక్షితమైన వాణిజ్య వాహనాలతో డిమాండ్‌ను తీర్చడానికి టాటా మోటార్స్ సిద్ధంగా ఉందని అన్నారు. తమ ఉత్పత్తులు, కస్టమర్ కేంద్రిత విధానం, వినూత్న పరిష్కారాలతో రాష్ట్ర పురోగతికి సహాయపడటంలో సమగ్ర పాత్రను పోషిస్తామని అన్నారు.

## మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులపై ఎస్ బీఐ అవగాహన

**విజయవాడ మేజర్ న్యూస్ :** మ్యూచువల్ ఫండ్స్ ఇతర పెట్టుబడుల్లో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు అవగాహన కలిగించడానికి ఎస్బిఐ స్మార్ట్‌గా ఒక చొరవని మొదలుపెట్టిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. హైబ్రిడ్ ఫండ్స్ గురించి దీనిలో వివరించామన్నారు. పెట్టుబడి పెట్టేటప్పుడు అధిక-రిస్క్ ఈక్విటీ, తక్కువ రిస్క్ డెట్, వస్తువుల (బంగారం, వెండి మొదలైనవి) వంటి ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా హెడ్జులు వంటి రిస్క్-రిటర్న్ పరంగా పరస్పర సంబంధం లేని ఆస్తి తరగతుల మధ్య ఎంచుకునే గందరగోళాన్ని తరచుగా ఎదురవుతుందని చెప్పారు. రెండిటి మీద పెట్టుబడి పెట్టాలి అనుకుంటే ఎదుగుదల, నిలకడ మధ్య సమతుల్యత ని ఆస్వాదించాలి అనుకుంటే? మీరు హైబ్రిడ్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టడం అనేది ఒక మంచి ఎంపిక అది రెండు లేదా అంతకంటే ఎక్కువ ఎంపిక ఏంటి అంటే రిస్క్ రిటర్న్ మధ్య ఉండాల్సిన సమతుల్యత ఉంటుందన్నారు. హైబ్రిడ్ ఫండ్స్ అనేవి మ్యూచువల్ ఫండ్ పథకాలు. ఇవి ఈక్విటీ (స్టాక్స్) డెట్ సాధనాలు (బాండ్లు, డిబెంచర్లు, డిపాజిట్ సర్టిఫికెట్లు),/లేదా ఆస్తుల కేటాయింపు, వృద్ధిని సాధించడానికి బంగారం, వెండి మొదలైన వస్తువుల మిశ్రమంలో పెట్టుబడి పెడతాయన్నారు. ఈ ఫండ్స్ వివిధ రిస్క్ లకు దారితీస్తాయనీ, హైబ్రిడ్ ఫండ్స్ వివిధ లాభాలను అందిస్తుందని, సమతుల్యతతో ఉన్న రిటర్న్ యొక్క రిస్క్ ఉంటుందని చెప్పారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన డీసీహెచ్ఎస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీను మర్యాదపూర్వకంగా నూతన డిసిహెచ్ఎస్ డా.జయకుమార్ కలిశారు. అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీల్లో భాగంగా కృష్ణాజిల్లా డిసిహెచ్ఎస్‌గా డా.జయకుమార్ బదిలీపై వచ్చారు.



## కృష్ణమోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉమా, కుమార్ రాజా

**పామర్రు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెరుకూరి కృష్ణ మోహన్ పెద్ద కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు, పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా, ఆంధ్రప్రదేశ్ గౌడ అభివృద్ధి - సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేనపార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్‌లతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా, ఎమ్మెల్యే కుమార్ రాజాలు కృష్ణమోహన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఘనంగా అమ్మినేని జ్వాలా ప్రసాద్ జన్మదిన వేడుకలు



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో తెదేపా నేత రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలతో కలిసి పుట్టినరోజు వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొని జ్వాలా ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 14 వార్డులో జ్వాలా యూత్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించి పేదలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండూరు వెంకటరావు, వేపూరి నాగేశ్వరావు, కాసర్ల లక్ష్మీనారాయణ, రాటకొండ చంద్రం, చిరుమామిళ్ల సుబ్బారావు, ఆనంద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## పైపులైన్ పనులను పరిశీలించిన కమిషనర్



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం వారు నందిగామ పట్టణంలోని ప్రధాన రహదారులను పర్యటనలో భాగముగా నందిగామ పట్టణంలో కీసర నుంచి మంచి నీటి సరఫరా చేయు మెయిన్ పైపు లైను లీకేజి అయినందున పైపు లైను మరమ్మత్తు చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించి ఆయా పనులను కమిషనర్ రమణ బాబు పరిశీలించారు. మున్నేరు వాగు నుంచి వచ్చు మంచి నీటి సరఫరా నిమిత్తం మున్నేరు వాగులో గల వాల్ పిట్స్ ను 15వ ఆర్థిక సంఘ నిధులతో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయించి జనవరి,2025 మాసము కల్లా నందిగామ పట్టణ ప్రజలకు ఎటువంటి అంతరాయము కలుగకుండా మంచి నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. చందర్లపాడు రోడ్డులోని రైతుబజారు పక్కన డ్రైనేజిను పరిశీలించిన సమయంలో రోడ్డు మీద నిర్మించిన డ్రైనేజీల మీద ఆక్రమంగా దుకాణములు నిర్వహించుచున్నారని, అందువలన డ్రైనేజి అస్థవ్యస్తంగా యున్నందున అటువంటి ఆక్రమణదారులకు ఎటువంటి నోటీసు జారీ చేయకనే దుకాణాలను తొలగించారని కమీషనర్ వారు



తెలియజేశారు. సదరు కార్యక్రమంలో నందిగామ పురపాల కసంఘ మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీర్, వార్డు ఎమి నిటీస్ సెక్రేటరీ వారలు పాల్గొన్నారని తెలియజేశారు.

# అలీ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవినేని ఉమా, కుమార్ రాజా





**పామర్రు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం అలినఖీ పాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, అన్న ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు నాయుడు వరకూ పసుపు జెండా భుజాన మోసిన టిడిపి సైనికుడు, ఉమ్మడి కృష్ణాజిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మొహమ్మద్ అలీ మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం అయన పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ-అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి లతో కలసి ఆలీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ ఆలీతో తనకున్న సాన్నిహిత్యాన్ని చేసుకున్నారు. ఆలీ కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాలకృష్ణ, లుక్కా రేణుకారావు, వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు తదితర నాయకులతోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అలీ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



పరుచూరి కుటుంబాన్ని పరామర్శించిన దేవినేని ఎమ్మెల్యే, కుమార్ రాజా అలాగే పమిడిముక్కల మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, హనుమంతపురం గ్రామ మాజీ సర్పంచ్ పరురు వెంకటేశ్వరరావు మూర్తి పట్ల నేను ఉమా తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. సోమవారం హనుమంతపురంలో పరుచూరి ఇంటికి వెళ్లిన ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షునిగా, గ్రామ పెద్దగా పార్టీ బలోపేతానికి పరుచూరి వెంకటేశ్వరరావు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమా తో పాటు ఎమ్మెల్యే కుమార్ రాజా, రాష్ట్ర గౌడ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, మూడే శివశంకరరావు లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# శానిటేషన్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలి



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్సుకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, అక్రమ తొలగింపులు ఆపాలని కోరుతూ ఆర్టీవో బాలకృష్ణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ నందిగామ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ వర్కర్స్ అనేక మంది పనిచేస్తున్నారు. పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లను శుభ్రం చేస్తూ ప్రాంగణంలో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ విద్యార్థులు ఆనారోగ్యం పాలుకాకుండా కాపాడటంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారు. అత్యంత కీలకమైన విధులు నిర్వహిస్తున్న వీరికి అతి తక్కువ వేతనం ఇచ్చి పనిచేయిస్తున్నారు. ఇచ్చే అరాకొరా వేతనం కూడా గత 5 నెలల నుంచి పెండింగ్లో ఉంది. దీనితో వీరి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి. శానిటేషన్ కార్మికులందరూ కూడా దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన పేద మహిళలే ఉన్నారు. కావున వీరి పరిస్థితిని అర్థం చేసుకుని బకాయి ఉన్న 5 నెలల వేతనాలు వెంటనే ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెలా మొదటి వారంలో క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించేలా చూడాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను తొలగించి తమ పార్టీకి చెందిన వారిని చేర్పించడానికి రాజకీయ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా కార్మికులను తొలగించడం చట్ట విరుద్ధం. కావున ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులెవరినీ తొలగించకుండా కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కర్రీ వెంకటేశ్వరరావు, శానిటేషన్ వర్కర్స్ బెల్లంకొండ లక్ష్మి, మై ముని, వరలక్ష్మి, సుశీల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలు శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళంలో ఫిబ్రవరి 6,7,8,9 తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని వాటిని విజయవంతం చేయాలనీ ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు తెలిపారు. సోమవారం కృష్ణా జిల్లా చల్లపల్లి లోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో మహా సభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ పాలకవర్గ విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. యువతకు ఉపాధి దొరకకపోవడంతో దేశంలో ప్రతి రోజు 40 నుంచి 45మంది వరకు నిరుద్యోగులు స్వయం ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనల్ క్రైమ్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి అని తెలిపారు. విద్య,వైద్యం, ఉపాధి,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులుగా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని వైద్యం అందరికీ అందడంలేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు. 22వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సమగ్ర యువజన విధానం, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్,నూతన పరిశ్రమలలో యువతకు ఉపాధి, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి చేయాలని కోరారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ప్రభుత్వా శాఖల్లో ఖాళీ ఉన్నా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.

ఎన్నో పోరాట ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటికరణకు వ్యతిరేకంగా, మహిళలపై జరుగుతున్న దాడులకు, వివిధ సామాజిక, ఆర్థిక రాజకీయ,అంశాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కన్వీనర్ లంకా నాగమల్లేశ్వర రావు, నాయకులు సిద్దాబత్తుల వాసు, కొల్లూరి శ్రీధర్, మల్లుపెద్ది రాజా నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారు సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** తమ సమస్యల పరిష్కారానికి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో ఆయన మీకోసం కార్యక్రమం నిర్వహించి డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, అదనపు ఎస్పి వివి నాయుడు, బందరు ఆర్డీవో కే స్వాతితో కలిసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చిన అర్జీలను పరిశీలించి జాప్యం చేయకుండా సకాలంలో అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. కోర్టు పెండింగ్ కేసులపై శాఖల వారీగా సమీక్షిస్తూ ఆయా శాఖలకు సంబంధించిన కేసులకు వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని, భవిష్యత్తులో న్యాయపరమైన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే స్పందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు.

డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టరేట్లోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ వాహనాలు ఎంతోకాలంగా నిరుపయోగంగా పడి ఉన్నాయని అట్టి వాహనాలను గుర్తించి, ఫిట్నెస్ రిపోర్టు సమర్పించాలని రవాణా శాఖ అధికారికి సూచించారు. రిపోర్టు ఆధారంగా పనికిరాని వాహనాలకు స్క్రాప్ కోసం బహిరంగ వేలం వేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు వివిధ శాఖల్లోని పాత రికార్డులను గుర్తించి నివేదికను తయారు చేయాలని, అందులో పనికిరాని రికార్డులను నిబంధనల ప్రకారం నిర్మూలించాల్సి ఉంటుందన్నారు. పాత రికార్డుల నిర్మూలన ప్రక్రియ మొత్తాన్ని రికార్డుతో పాటు వీడియో చిత్రీకరణ చేయాల్సి ఉంటుందని, ఈనెల 15 కల్లా అది పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను నిత్యం పరిష్కరించే దిశగా జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నందు సోమవారం ఉదయం కమిషనర్ ధ్యానచంద్ర సూచన మేరకు అధికారులు నిర్వహించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 10 ఫిర్యాదులు అందుకున్నారు.

కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదులు అందించిన ప్రజలతో అన్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగంలో 5 అందుకున్నారు, ఇంజనీరింగ్ 2, ప్రజారోగ్యం 1, రెవిన్యూ విభాగంలో 1, హార్టికల్చర్ 1 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ బి.చంద్రశేఖర్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇంచార్జ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సుపరింటంగ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) నారాయణ, డీఎఫ్ఓ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 13.00 గంటల వరకు ఎన్. టి. ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో ఎన్.టీ.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి.లు కె ఉమా మహేశ్వర రాజు, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 70 ఫిర్యాదులపై భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెల్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడమైనది. అందిన ఫిర్యాదుల్లో నగదు లావాదేవీలకు సంబంధించినవి 18, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించినవి 6, మహిళా సంబంధిత నేరలకు సంబంధించి 2, భూవివాదాలకు సంబంధించినవి 16,, వివిధ మోసాలకు సంబంధించినవి 8, రోడ్డు ప్రమాదలకు సంబంధించి 2, దొంగతనాలకు సంబంధించినవి 5, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 13, మొత్తం 70 ఫిర్యాదులును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.





## వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**గన్నవరం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** స్థానిక షాలోం ప్రార్థనా మందిరంలో కీర్తిశేషులు మొట్టపర్తి చంద్రా సుబ్బారావు జ్ఞాపకార్థం మొట్టపర్తి కాశీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వికేఆర్ కళాశాల ఉద్యోగి దేవరపల్లి ఏసుబాబు పర్యవేక్షణలో కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు చేతుల మీదగా 100 మందికి దుప్పట్లు అందజేశారు. నిరుపేదలకు సహాయం చేయడంలో దాతల సహకారం మరువలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు టి.దేవ సహాయం, విజయకుమారి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దేవరపల్లి జయరాజు, లాయర్ సిహెచ్.విజయ్ కుమార్, పెద్దలు బాలశ్రీనివాస్, నార్లసురేష్ పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం హుండీ కానుకలు లెక్కించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా తొమ్మిది నెలలకు5,79,880/- రూపాయల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో గంగాధర తెలిపారు. ఈ హుండీ కానుకల లెక్కింపులో ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్, రామాలయం ఈవో మూర్తి, సుధీర్, పరిటాల శివ సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు పాల్పడితే పోరాటం చేస్తాం



**జగ్గయ్యపేట, డిశంబర్ 2, మేజర్ న్యూస్ :** పట్టణంలో నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జగ్గయ్యపేటలో జరిగిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం బహిరంగ సభకు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు తరలిరావడం అభినందనీయం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు పాల్పడితే ప్రజల తరఫున పోరాటం చేస్తాం అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడే పార్టీ ఒక్క వైసీపీ పార్టీ మాత్రమే అని అన్నారు. కూటమి ప్రభుత్వం పై ఆరు నెలల కాలంలోనే అన్ని వర్గాలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, కూటమి నాయకులు ఎన్నికల ముందు చెప్పిన మాటలకు అధికారంలోకి వచ్చిన తర్వాత వారు చేసే పనులకు ఎలాంటి పొంతన లేదన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా వైసీపీ ప్రభుత్వంలో చెప్పిన సమయానికి పథకాలు అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెల్లిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న నాయకుడు దేశ చరిత్రలోనే ఎవ్వరన్నా ఉన్నారంటే అది ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్కపూడి గాంధీ,కౌన్సిలర్ వట్టెం మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నంబూరు రవి, చౌడవరపు జగదీష్, బద్దు నాయక్, బూడిద నరసింహరావు, కన్నమాల శామ్యూల్, మాతంగి నాగబాబు, హుసేన్,ఉపేంద్ర రెడ్డి, సత్యశ్రీనివాస్,న్యాయవాది, శ్రీను, వినోద్,వైసీపీ శ్రేణులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు కలిసిన మునియ్య



**ఏ.కొండూరు, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** మండలంలోని పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన వాసం మునియ్య రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా సోమవారం ఉండవల్లిలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు వాసం మునియా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకి శుభాకాంక్షలు తెలియజేసిన వాసం మునియ్య



**నందిగామ, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర మాదిగ కార్పొరే షన్ డైరెక్టర్ వాసం మునియ్య తంగిరాల సౌమ్యని వారి కార్యాలయంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చైర్మన్‌ని కలిసి వినతిపత్రం అందించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, డిశంబర్ 2, మేజర్ న్యూస్ :** విజ యవాడ ఆర్టీసీ చైర్మన్ కార్యాలయంలో జగ్గయ్య పేట ఆర్టీసీ డిపో సమస్య లపై ఆర్టీసీ చైర్మన్ కొన కళ్ళ నారాయణరావు ని మర్యాదపూర్వకంగా కలి సి కొత్త బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా బస్టాండ్, డిపో లోను ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని శాసనస భ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, కళ్యాణం కృష్ణారావు, కళ్యాణం మురళి, కాసరగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుకి గద్దర్ పురస్కారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాకు పి గన్నవరంకి చెందిన మమత స్వచ్ఛంద సేవా సమితి ప్రముఖ వాగ్గేయకారుడు గద్దర్ జాతీయ సాహితీ సేవా పురస్కారానికి పిట్టల వాని పాలెం చెందిన గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఎంపికయ్యారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 12న ఈ అవార్డు ప్రధానం చేయనున్నారు.గద్దర్ కుమార్తె, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, సాహితీ అకాడమీ చైర్మన్ డాక్టర్ జివి.వెన్నెల చేతుల మీదుగా ఈ అవార్డును బహుకరిస్తారని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కోరుకొండ జాన్ తెలియజేశారు.

## ఘనంగా పోలి పాడ్యమి వేడుక



**కంచికచర్ల డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** పోలి పాడ్యమి పార్టీ మినీ భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే నది స్నానమాచరించి దేవాలయాల్లో నదీ పరివాహక ప్రాంతాల్లో దీపాలు వెలిగించారు. కార్తీక మాసం ముగిసి మార్గశిర శుద్ధం పాడ్యమి నీ పోలీ పాడ్యమి గా భావించి భక్తిశ్రద్ధలతో నదీ స్నానం చేసి ఆవు నేతిలో ముంచిన వత్తులను అరటిడొప్పలలో పెట్టి వెలిగించి నీటిలో వదిలారు. స్థానిక శివాలయంలో, శ్రీ శివ సాయి క్షేత్రంలో భక్తులు కిటకిటలాడారు. శుద్ధ పాడ్యమిని పురస్కరించుకొని భక్తులు అర్చకులకు స్వయంపాకం అందజేసి ఆశీర్వచనాలు పొందారు. అర్చకులు భక్తులకు నెలవారి ప్రసాదాల అందజేశారు.

# నీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికల్లో జనసేన ప్రాతినిధ్యం బలంగా ఉండాలి




### అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)

**రెడ్డిగూడెం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఆధ్వర్యంలో జనసేనపార్టీ రెడ్డిగూడెం మండల, గ్రామ నాయకులు సమావేశం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో గాంధీ మాట్లాడుతూ త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికల్లోను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికల్లో జనసేన ప్రాతినిధ్యం బలంగా ఉండాలని దీనికి నాయకులంతా సమాయత్తం కావాలని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాల బ్యాంకులు నామినేటెడ్ అయిన ఎలక్షన్ అయినా జనసేనపార్టీ ప్రతినిత్యం బలంగా ఉంటుందని తెలిపారు. మండల అధ్యక్షులు కాంతారావు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులు, కాలువలు ఆయకట్టు ప్రాంతంలో భూములున్నటువంటి జనసైనికులను నీటి సంఘాల ఎన్నికల్లో ప్రాతినిధ్యం వహించేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో జనసేనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్డీఏ నాయకులను కోరమన్నారు. నిబద్ధతతో పనిచేసిన జనసైనికులకు న్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాములపాటి సుందరరామిరెడ్డి,నాయకులు క్రాంతిబాబు,కొండపల్లి మణికంఠ, పడిశాల రమేష్, గంగాధర్, సాంబశివరావు, రామకృష్ణ, సుభానీ,సురేష్, కొండలరావు, గురుప్రియతం, వేణు,సుధీర్,ప్రవీణ్,పీనానాయక్,ప్రవీణ్,బాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సోమవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 4 గురికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున మిగిలిన 13 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు.. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## బెజవాడ తాతయ్య సంస్మరణ సభ



**ఏ.కొండూరు, డిసెంబర్. 2 మేజర్ న్యూస్:** మండలంలోని చీమలపాడు గ్రామానికి చెందిన టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్ తండ్రి బెజవాడ తాతయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి సమస్మరణ సభ సోమవారం చీమలపాడు గ్రామంలో వారి స్వగృహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య చిత్రపటానికి జిల్లా, నియోజకవర్గ,, మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి శ్రద్ధాం జలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయ కులు సిరాజేశ్వ రరావు, నాయకులు విజయబాబు, మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, మాజీ ఏఎంసి చైర్మన్ ఏ రమేష్ రెడ్డి,ఎస్సీ రాష్ట్ర నాయకులు బి నారాయణ, మహిళా నాయకులు బి నాగ పద్మ, ఎం ఉష, బీసీ నాయకులు కే శేషగిరిరావు,ఎస్సీ నాయకులు ఎం రామారావు,( జాన్) జే కిషోర్, ఎస్టి నాయకులు భీమా, పీక్లా, గోపిరాజు మైనారిటీ నాయకులు కరీముల్లా, ఆదాం, సుభాని, ఎస్ఐ చల్ల కృష్ణ, ఏ ఏ ఎం టి కే దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మొహిద్దీన్ షా తాజ్ ఖాదరి బాబా, ఖలీల్ బాబు, గ్రామ నాయకులు స్టాలిన్, వీరయ్య,సుబ్బారావు, కుమారులు బి తిరుపతిరావు, బి సాంబయ్య, బి గోపాల్ రావు పాల్గొన్నారు.



## కృష్ణాజిల్లాలో మీ కోసం కార్యక్రమానికి విశేష స్పందన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఆధ్వ ర్యంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక మీ కోసం కార్యక్రమం విజయవంతం గా నిర్వహించబడుతుంది. ఎస్పీ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, చట్ట పరమైన పరిష్కారాలను అందించడంతో ఈ కార్యక్రమం మరింత ప్రాము ఖ్యత పొందుతోంది. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని నలుమూలల నుండి 42 మంది ప్రజలు వివిధ సమస్యలతో హాజరయ్యారు. ఎస్పీ ప్రతి ఒక్కరి సమస్యను గురించి ముఖాముఖి వారితో మాట్లాడి, వారి సమస్యను నిశితంగా తెలుసుకొని, సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదులను బదిలీ చేసి, సమస్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు చట్టబద్ధమైన పరిష్కారం అందించడం తమ ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి ఫిర్యాదుపై వేగవంతంగా చట్ట పరిధిలో విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఫిర్యాదులపై బాధ్యతతో వ్యవహరించి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రతి పోలీసు అధికారి కృషి చేయాలని ఆయన తెలిపారు. కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి అలసత్వానికి తావు ఉండదని హామీ ఇచ్చారు. “మీ కోసం” కార్యక్రమం ద్వారా ప్రజల భద్రతకు, సంక్షేమానికి ప్రాముఖ్యత ఇచ్చే విధానాలను పాటిస్తామని ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్ జె. సుశీల దేవి



**రెడ్డిగూడెం డిసెంబర్ 2, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండ లంలో నాగులూరు రంగాపురం రెడ్డీ గూడెం గ్రామములలో విస్తృతముగా పర్యటించిన తహసీల్దారు జి సుశీల దేవి రెడ్డిగూడెం రైతులతో మమేకమై వర్షములకు తీసుకొనవాల్సిన జాగ్రత్తలు చెప్పి పట్టాలు కప్పించి ధాన్యంను కటా వెపించి లారీలను కూడా ఆరెంజ్ చేసి యున్నారని, ప్రభుత్వం వారి రైతు సేవా కేంద్రాలను ఉపయోగించుకొనవాల్సినదిగా కోరారు. తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యమునుకూడా ప్రభుత్వం కొనుగోలు చేయబడునని రైతులకు తెలియజేశారు, అదే విధంగా నీటి సంఘాల ఎలక్షన్స్ పై సోమవారం తహసీల్దారు జె సుశీల దేవి మండలంలోని అందరూ పొలిటికల్ పార్టీ నాయకులతో కూడా అవగాహన సదస్సు నిర్వహించియున్నారు.

### ఎలక్షన్స్ పై ట్రైనింగ్ క్లాసులు

డిసెంబర్ 3వ తేదీ నీటి సంఘాల ఎలక్షన్స్ పై రెడ్డిగూడెం మండలం లో డ్యూటీ పడిన అందరూ అధికారులకు ట్రైనింగ్ క్లాస్ లు కొత్త రెడ్డిగూడెం కల్యాణ మండపంలో ఉదయం 10.00గంటలకు జరుగునని తహసిల్దార్ జె సుశీల దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడంపై వాహనదారులకు అవగాహన







**వత్సవాయి, డిశంబర్ 2,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు నందిగామ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో స్థానిక ఎస్ఐ ఉమామహేశ్వరావు హెల్మెట్ లేని ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. హెల్మెట్ లేని ద్విచక్ర వాహన దారులకు జరిమాన విధించి వాహనాలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే సురక్షితంగా మీరు గమ్య స్థానం చేరి మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డుపై ఎలాంటి ప్రమాదాల జరిగిన ప్రాణాపాయ స్థితి నుండి బైట పడొచ్చు అన్నారు. మీరు హెల్మెట్ ధరించి తోటి వారికి ఆదర్శంగా ఉండాలని ఆయన సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసిన ద్విచక్ర వాహనదారులు ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరమని ఆయన అన్నారు. హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు దరఖాస్తులు ఆహ్వానం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండల పరిధిలోని రెండు రేషన్ షాపులకు శాశ్వత ప్రతిపాదిక న డీలర్ నియామకం చేపట్టుటకు గాను అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవలసిందిగా అవనిగడ్డ తహసీల్దార్ కే.నాగమల్లేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం రెవిన్యూ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రామకోటిపురం గ్రామంలో 0634017 వ నెంబర్ షాపుకు ఓసి జనరల్, అశ్వరావు పాలెం గ్రామంలో 0634020 వ నెంబర్ షాపునకు బి సి ఏ డీలర్లుగా నియమించేందుకు గాను 10వ తరగతి ఆపై చదువుకున్న వారు ఈనెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం అభ్యర్థులకు వ్రాత పరీక్ష ,ఇంటర్వ్యూ నిర్వహించి సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకుంటాని తెలిపారు.

## ఘనంగా సమరసత సేవా ఫౌండేషన్ వసంత ఉత్సవం

### జనవరి 5న జరగబోయే హైందవ శంఖారవాన్ని విజయవంతం చేయండి



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ ప్రారంభించబడి ఈ నాటికి 9 సంవత్సరాల పూర్తయినా సందర్భంగా సోమవారం వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గన్నవరం ఖండ కార్యవాహ ఎదురువాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్గీయ పి.వి.ఆర్.కె ప్రసాద్ ఆలోచనలతో సమరసత సేవా ఫౌండేషన్ ఆవిర్భావం జరిగి ఈ డిసెంబర్ 2 నాటికి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరం లోకి అడుగులు వేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. 60 మంది మఠాధిపతుల ఆశీస్సులతో ధర్మ ప్రచారం చేస్తూ అడుగులు వేస్తున్న తరుణంలో ఇంతవరకు అన్ని విధాల సహాయం అందిస్తూ పనిచేస్తున్న అందరికీ సమరసత సేవ ఫౌండేషన్ తరుపున అభినందనలు తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన, మత్స్యకార వివిధ ప్రాంతాలలో 822 దేవాలయాల నిర్మాణం,నిర్వహణ చేయడం. ప్రతి ఆలయ నిర్మాణానికి టీటీడీ ద్వారా ఆర్థిక సహాయం అందించడం. బలహీన వర్గాలకు చెందిన 800 మందికి పైగా అర్చకులకు ఇప్పుడు ఈ ఆలయాలలో అర్చక స్వాములుగా సేవలందించే అవకాశం కల్పించడం. ఆలయ ప్రాంగణంలోనే 301 బాల వికాస్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. గిరిజన మండలాల్లో, గ్రామాలలో గిరిజన చరిత్ర, వారసత్వం,సంస్కృతిని తెలియజేసే కరపత్రాలను, గిరిజన దేవతలను చిత్రీకరించిన స్టిక్కర్లను, ఇంటింటి ధర్మ ప్రచారంలో పంపిణీ చేయడం ఇవన్నీ సమరసత విజయలుగా పేర్కొన్నారు. అనంతరం జనవరి 5 న జరగబోయే హైందవ శంఖారావం ఆహ్వాన పత్రికలు గ్రామ గ్రామాన ఆహ్వానించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఖండ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు,ఎస్ఎస్ ఫ్ సభ్యులు శ్రీపతి నరసింహారావు, బాపులపాడు మండల కన్వీనర్ తట్టి సుబ్బారావు, మండల సహ కన్వీనర్ దావులూరి శ్రీహరి, బలరాం,కార్యకర్తలు, గ్రామ భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మండలి చిత్రపటానికి పాలాభిషేకం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నిర్మాణాత్మక అభివృద్ధి చేస్తున్న బుద్ధప్రసాద్ పై బురద చల్లే ఆలోచన మానుకోవాలని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చిత్రపటానికి కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మత్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసం అవాకులు చేవాకులు పేలి తమ పార్టీని బలోపేతం చేసుకోవాలనే ప్రయత్నం పద్ధతి కాదన్నారు. ప్రధాని మోడీ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని నభూతో నభవిష్యతీ అనే స్థాయిలో తీర్చిదిద్దటం ఖాయమన్నారు. టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరు నెలల్లోపే కోట్లాది నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అన్నారు. కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలు అధికారం ఇస్తే ఐదేళ్ల కాలాన్ని వృధా చేసిన సింహాద్రి రమేష్‌కు ఇప్పుడు బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఆరు నెలలుగా జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక విమర్శలు మొదలుపెట్టారన్నారు. ఐదేళ్లు ఇసుక, బుసక, బ్లాక్ శాండ్ అమ్ముకుని కోట్లు దోచుకున్న వారికి బుద్ధప్రసాదును విమర్శించే అర్హత లేదన్నారు.

బీజేపీ నియోజకవర్గ నాయకులు జీవీ నగరాయలు మాట్లాడుతూ ఐదేళ్లలో నియోజకవర్గంలో సీసీ రోడ్లు, ఆర్.అండ్.బీ రోడ్ల అభివృద్ధిని విస్మరిస్తే, ఆరు నెలలుగా కూటమి ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించటంతో పాటు ఆర్.అండ్.బీ రోడ్లు అభివృద్ధి చేస్తోందన్నారు. టీడీపీ నాయకులు బండే రాఘవ మాట్లాడుతూ నియోజకవర్గానికి రూ.40 వేల కోట్ల అభివృద్ధి నిధులు వచ్చే గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రాన్ని వైసీపీ ఐదేళ్ల పాలనలో విస్మరిస్తే తమ నాయకుడు మండలి బుద్ధప్రసాద్ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి కృషి చేసి సాధించారన్నారు. గత టీడీపీ హయాంలో క్రీడాభివృద్ధికి చేపట్టిన నాగాయలంక జల క్రీడల శిక్షణ కేంద్రాన్ని సింహాద్రి రమేష్ నిర్లక్ష్యంగా వదిలేస్తే బుద్ధప్రసాద్ ఆరు నెలల్లోనే నిధులు సాధించారన్నారు.

జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు మాట్లాడుతూ ఐదేళ్లు అభివృద్ధి మరిచిన వైసీపీ నాయకులకు ఇప్పుడు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రధాని మోడీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూ టీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ నియోజకవర్గంలో ఎన్ని కోట్లు నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నారో తెలుసుకో వాలన్నారు. టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మణిమకుటం లాంటి గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం సాధించిన బుద్ధప్రసాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అన్నారు.



## సంఘటన స్థలంలోనే రైతుల సమస్యను పరిష్కారం

**పామర్రు డిసెంబర్ 2 మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పెదపారుపూడి మండలం పర్యటనలో భాగంగా మహేశ్వరపురం గ్రామంలో పలువురు రైతులు ధాన్యం లోడు ఎత్తేందుకు లారీలు రావడంలేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా అధికారులు, కలెక్టర్‌తో మాట్లాడి లారీలను ఏర్పాటు చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జనసేన పార్టీ పామర్రు నియోజవర్గం ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), జుజ్జవరపు బాజీ, చప్పిడి కిషోర్ పాల్గొన్నారు.

## రైతు శిక్షణ కార్యక్రమం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉద్యాన శాఖ అధికారి ఎన్ రమేష్ డిజిటల్ గ్రీన్ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్య ఆధ్వర్యంలో పులిగడ్డ సచివాలయ ప్రాంగణంలో సోమవారం రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎన్ రమేష్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ,డిజిటల్ గ్రీన్ సంస్థలతో అమలుపరుస్తున్న ఈ మిర్చ ప్రాజెక్ట్ గురించి ప్రాజెక్టెడ్ ద్వారా రైతులకు అవగాహన కలిగించారు పంట సలహాలు నాణ్యత పరీక్షలు, మార్కెటింగ్ అవకాశాల గురించి వివరించారు డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి కమలాకర్ మాట్లాడుతూ రైతులు అన్ని రకాల పంటలకు సంబంధించిన సలహాలను తమ మొబైల్ ఫోన్లో ఫార్మర్ చాట్ అనే యాప్ ద్వారా తమ యొక్క మొబైల్ ఫోన్లో పొందచ్చని యాప్ లో పంట సలహాలతో పాటు వాతావరణ సమాచారం, మార్కెటింగ్ ధరలు సమాచారం పొందవచ్చు అన్నారు ఈ ఫార్మర్ చాట్ యాప్ ను మరింత మంది రైతులు వినియోగించుకోవాలని ఇది ఉచిత సేవ అని తెలిపారు ఈ కార్యక్రమంలో పులిగడ్డ గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఎంపీటీసీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు విహెచ్ఎ సౌమ్య బాలాజీ శ్రీజ లక్ష్మి, రైతులు పాల్గొన్నారు

## గురుకుల విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** భారతీయ ఆయుర్వేద వైద్యులు ధన్వంతరీ జయంతి వారోత్సవాలను పులిగడ్డ గురుకుల పాఠశాలలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సిపిఆర్ ద్వారా గుండెపోటు వచ్చిన వ్యక్తులను ఎలా రక్షించాలో అవగాహన కల్పించారు. గుండె నొప్పి వచ్చినప్పుడు ఎంతో నిస్సత్తువగా, చిరాకుగా ఉంటుందని, ఇంతలో అకస్మాత్తుగా గుండెలో ఏదో గట్టిగా పట్టేసినట్లు తీవ్రంగా నొప్పి మొదలవుతుంది, ఆ నొప్పి అలా భుజాలవరకు, ఇంకా పైకి దవడల వైపు కూడా ప్రాకుతోంది.ఆ కారణంగా మనిషి మృతి చెందుతాడు అలాంటివారిని సి పి ఆర్ చేయటం ద్వారా బ్రతికించి వచ్చు అని డాక్టర్ వంగర శేషగిరిరావు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య భారతి అఖిలభారత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 467 మంది బాలురకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు ఆరోగ్య భారతి కార్యదర్శి డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్ ఆరోగ్య భారతి గూర్చి దినచర్య గురించి వివరించారు.స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ టి పి కుమార్ విద్యార్థులకు ఆరోగ్య విషయాలు తెలియజేశారు. సంస్కృత ఉపాధ్యాయులు శ్రీకాంత్ మితాహారాన్ని గూర్చి శ్లోకాలతో వివరించారు.

# ట్రాఫిక్ రద్దీ నియంత్రణలో భాగంగా ట్రాఫిక్ అంబాసిడర్ల ఏర్పాటు








**పోలీస్ కమీషనర్ ఎస్. వి. రాజ శేఖరబాబు**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో విపరీతంగా పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించే దిశలో భాగంగా నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి రాజశేఖర్ బాబు వినూత్నంగా ఆలోచించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని లైవ్ డ్రోన్ కెమెరాల (లైవ్ డ్రోన్ ఇంటిగ్రేటెడ్ టు కమాండ్ కంట్రోల్), అస్త్రం యాప్ ల ద్వారా ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ నుంచి అధికారులు పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ట్రాఫిక్ నియంత్రించారు. విజయవాడ నగరంలో ఇబ్బడి ముబ్బడి గా పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించే దిశలో సాంకేతికతను ఉపయోగించుకొని ఏ విధంగా జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కంజక్షన్స్ త్వరితగతిన తగ్గించి ప్రజలకు/ వాహనదారులకు రవాణాను సులభతరం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలలో పోలీస్ కమీషనర్ మరో ముందడుగు వేస్తూ బాధ్యత కలిగిన స్థానిక వ్యక్తులను ట్రాఫిక్ అంబాసిడర్లుగా ఏర్పాటు చేసి వారి ద్వారా సమాచారం సేకరించి త్వరితగతిన సమస్యను పరిష్కరించవచ్చుఅని ఇచ్చిన సూచన మేరకు నగరములో నివసించు వివిధ వృత్తుల వారిని వారి అనుమతితో వారిని "ట్రాఫ్ఫిక్ అంబాసిడర్స్" గా గుర్తించి వారి మొబైల్ నెంబర్స్ తో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం జ్యోతీ కన్వెన్షన్ హాల్‌లో ట్రాఫ్ఫిక్ అధికారులకు, ట్రాఫిక్ అంబాసిడర్లకు సమన్వయ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ముఖ్య అతిథిగా విచ్చేసిన పోలీసు కమీషనర్ మాట్లాడుతూ నగరంలో వివిధ కారణముల వలన ట్రాఫిక్ అంతరాయములు ఏర్పడటం, దానివలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని వారికి వివరించి, దానిని అధిగమించుటకు గాను ట్రాఫిక్ సిబ్బంది సేవలతో పాటు సాంకేతికంగా అస్త్రం యాప్ వినియోగంలోకి తీసుకువచ్చి తద్వారా అక్టోబర్ నెలలో ట్రాఫ్ఫిక్ అంతరాయముల మీద నవంబర్ నెలలో బాగా తగ్గడం గుర్తించడం జరిగిందని తెలియచేసినారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు సహాయ సహకారం కుడా పోలీసు వారికి అవసమని దానిలో భాగంగా ట్రాఫ్ఫిక్ అంబాసిడర్స్ సేవలు వినియోగించుటకు కమాండ్ కంట్రోల్ రూమ్ నందు ట్రాఫిక్ సిబ్బందితో ఉంటుందని వాట్స్ ఆప్ లో ఫోటో ద్వారా గాని, ఫోన్ ద్వారా గాని లేదా సంక్షిప్త మెసేజ్ ద్వారా గాని నగరములో ప్రయాణించు నపుడు ఏదైనా వాహనము బ్రేక్ డౌన్ అయినాగాని రోడ్డు ప్రమాదం జరిగినా గాని, ధర్నా,ర్యాలీ, ఊరేగింపులు, ప్రక్రుతి వైపరీత్యాలు జరిగినపుడు ట్రాఫ్ఫిక్ అంతరాయము ఏర్పడినపుడు మీరు స్పందించి వెంటనే పై వాట్స్ ఆప్ నెంబర్ కు సమాచారము పంపినచో వెంటనే అక్కడ సిబ్బంది సంభందిత ట్రాఫిక్ అధికారులను అప్రమత్తం చేసి సత్వరమే ట్రాఫ్ఫిక్ అంతరాయము తొలగించి ప్రజలకు కలిగిన అసౌకర్యము నివారించ బడును. కావున మీరు చేసే చిన్న సహకారము ఒకొక్క సారి అత్యవసర చికిత్స అవసరమైన వారి ప్రాణాలు కాపాడ బడతాయి, ఏదైనా అత్యవసర పని మీద వెళ్ళేవారు సకాలములో వారి గమ్య స్థానములకు చేరుకొని వారి పనులు విజయవంతము చేసుకొనే అవకాశం వుంటుంది. కాబట్టి "ట్రాఫ్ఫిక్ అంబాసిడర్స్" గా మీరు సైతం సామాజక భాద్యత అని గుర్తించి యన్.టి.ఆర్ ట్రాఫ్ఫిక్ విభాగామునకు చిన్న సమాచారం ఇచ్చి అంతరాయము లేని ట్రాఫ్ఫిక్ నగరముగా చేయుటలో భాగస్వామ్యులు అవుతారని ఆశిస్తున్నామని కోరారు.

ఈ కార్యక్రమములో లా అండ్ ఆర్డర్ డి.సి.పి. గౌతమి శాలీ, డి.సి.పి. ట్రాఫిక్ కృష్ణమూర్తి నాయుడు, క్రైమ్ డి.సి.పి. తిరుమలేశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., ఏ.వి.యల్.ప్రసన్న కుమారు, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డి.సి.పిలు, జి.రామకృష్ణ, టాస్క్ ఫోర్సు అడిషనల్ డి.సి.పి శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఏ.సి.పిలు, లా అండ్ ఆర్డర్ ఏ.సి.పిలు సి.ఐలు, యస్.ఐ.లు, సిబ్బంది, ట్రాఫిక్ అంబాసిడర్లు పాల్గొన్నారు.




# వ్యర్థ నిర్వహణలో అధునాతన టెక్నాలజీని వాడండి




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వ్యర్థ నిర్వాహణలో విజయవాడలో అగ్రస్థానంలో నిలవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులను ఆదేశించారు. విజయవాడ ను స్వచ్ఛతలో ముందడుగులో ఉంచేందుకు గత ఏడు సంవత్సరాలుగా స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి స్థానంలో ఉన్న ఇండోర్ నగరం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులతో పర్యటించారు. ఇండోర్ నగరంలో అమలు చేస్తున్న వ్యర్థపదార్థాల నిర్వహణను అధికారులతో పరిశీలించారు. వాళ్ళు అమలు చేస్తున్న ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసే విధానం, వారు వాడుతున్న వ్యర్థ సేకరణ వాహనాలు, వాటికున్న జిపిఎస్ మెకానిజం, చెత్త సేకరణ రూటు మారితే జిపిఎస్ లో గమనించిన కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్ కి తెలియపరచి వ్యర్థ సేకరణను ఖచ్చితంగా జరిగేటట్టు చూసుకునే విధానం, ఎంఆర్ఎఫ్ ప్లాంట్, వ్యర్థ నిర్వహణలో ఉపయోగించే టెక్నాలజీ, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విజయవాడకు తగ్గట్టుగా ఇండోర్ వారు వాడుతున్న టెక్నాలజీ, అమలుపరిచి వ్యర్థ నిర్వహణలో అగ్రస్థానంలో నిలపాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి. సత్యకుమారి, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెహికల్ డిపో ఏసు పాదం పాల్గొన్నారు.





## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు అభినందనలు తెలిపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** సోమవారము ఢిల్లీలో కేంద్ర హోం వ్యవహారాల మంత్రి అమిత్ షాని మర్యాద పూర్వకంగా కలిసి, ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఎన్నికలలో విజయం సాధించినందుకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ మహారాష్ట్ర లో జనసేన అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రచారం నిర్వహించిన అన్ని ప్రాంతాలలో తమ అభ్యర్థులు విజయం సాధించారని, పవన్ కళ్యాణ్ కు అక్కడి ప్రజలలో గల ఆదరణ వల్ల మా గెలుపులో అయన కూడా భాగ మాయ్యారని, పవన్ కళ్యాణ్ మంచి క్రౌడ్ పుల్లర్ అని అయన తెలిపారు. ఇందుకు ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ,త్వరలో ఢిల్లీలో జరగబోయే ఎన్నికలలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999